www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 63 | బుధవారం | 25, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర



- ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్

**న్యూఢిల్లీ,డిసెంబర్24 (వార్త వేదిక సూర్య):** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల

మిగతా 2లో..

## నిమిషానికి 2 బిర్యానీలు..

- 97 లక్షలకు పైగా ఆర్డర్ చేసిన హైదరాబాదీలు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది.

మిగతా 2లో..

## బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

- డిసెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహణ
- నవ్ సత్యాగ్రహ బైఠక్ అని నామకరణం
- మహాత్ముడు తొలిసారి బెలగావి నుంచే బాధ్యతలు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబర్24 (వార్త వేదిక సూర్య):** జాతిపిత మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేదికపై ఈ సారి సీడబ్ల్యూసీ

మిగతా 2లో..



## దేశ వ్యాప్తంగా క్రిస్మస్ శోభ

- పండగలో క్రిస్మస్ ట్రీకి ప్రత్యేకత
- ఒక్కోదేశంలో ఒక్కోలా పండగ నిర్వహణ

**విజయవాడ,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** క్రిస్మస్ పండుగ రానే వచ్చింది. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ శోభ కనినిస్తోంది. మిగతా పండుగల కన్నా క్రిస్మస్ కాస్త ప్రత్యేకం. ఎందుకంటే క్రిస్మస్ వేడుకలను కచ్చితంగా ఇలానే జరుపుకోవాలనే నియమాలేమీ ఉండవు. కొన్ని దేశాల్లో క్రిస్మస్‌కు పదిపదిహేను రోజుల ముందు నుంచే వేడుకలు మొదలైతే, కొన్ని దేశాలు పండుగ తర్వాత కూడా అందరిలో ఆ ఆనందాల్ని నింపుతాయి. ఈ పండుగలో ప్రధానంగా కనిపించేది క్రిస్మస్ ట్రీ. ప్రతీ ఇంట్లో క్రిస్మస్ ట్రీని రకరకాలుగా అలంకరించి, దీపాల వెలుగులతో నింపేస్తుంటారు. అయితే క్రిస్మస్ ట్రీ అన్నిచోట్ల ఒకేలా ఉండదు.

మిగతా 2లో..

## అసలు రైతులకే రైతు భరోసా వర్తింపు

- పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు
- మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



**ములుగు,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు

మిగతా 2లో..




## మళ్ళీ పిలిస్తే రావాలి

- ముగిసిన అల్లు అర్జున్ విచారణ
- తండ్రి అరవింద్‌తో కలసి హాజరు
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డు
- మళ్లీ పిలిస్తే అందుబాటులో ఉండాలన్న పోలీసులు

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అల్లు అర్జున్ విచారణ ముగిసింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

- అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ
- ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన
- అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో..

## అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

- ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

**ఖమ్మం,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

మిగతా 2లో..






## ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

- తెలంగాణ బిల్లు ఆమోదంలో జైపాల్ రెడ్డిది కీలక భూమిక
- యాదవరెడ్డి పుస్తకావిష్కరణలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిణామ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకురావాలని

మిగతా 2లో..

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ

మిగతా 2లో..

## 'వార్తా వేదిక సూర్య' కథనానికి స్పందించిన రాచకొండ పోలీస్ కమిషనర్

### 'ఆ మూలమలుపు యమ డేంజర్' శీర్షికన ప్రచురితమైన వార్త

### బారికేడ్లను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టిన పోలీసులు




**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** మండలంలోని జలాల్ పురం చెరువు కట్ట వద్ద రాచకొండ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో 11 బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆ మూల మలుపు యమ డేంజర్ అని వార్త వేదిక సూర్య పత్రికలో ప్రచురితం కావడం పట్ల పోలీస్ శాఖ అధికారులు స్పందించారు. మూలమలుపులో అతివేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పో తుండటంతో పోలీసులు రక్షణ చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, పోలీసులు ముత్తయ్య, వెంకటేష్, శ్రీను , శ్రీనివాస్, వినోద్ , జగన్, కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . చెరువు కట్ట వద్ద రక్షణ చర్యలు చేపట్టడం వల్ల పోలీసులకు పలువురు కృత`జ్ఞతలు తెలిపారు.









## కెసిఆర్, హరీష్‌రావులకు హైకోర్టులో ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా

మిగతా 2లో..

## సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

- ఎవరూ కావాలని ఇలాంటి ఘటనను కోరుకోరు
- పరిశ్రమకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటా
- సిఎం రేవంత్‌తో కలసి అన్ని విషయాలు చర్చిస్తా
- రేవతి కుటుంబానికి అండగా నిలబడతాం
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు
- అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని,



అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడంతో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేంద ప్రభుత్వం ధరలను నియంత్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్ర పోతోంది’ అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## సెకనుకు 2 బిర్యానీలు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు. దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి ‘ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్’ ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది. ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగఢ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు. ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

## దేశ వ్యాప్తంగా క్రిస్మస్ శోభ

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కో దేశంలో ఒక్కో ప్రత్యేకతతో ఉంటుంది. అంతేకాదు, కొన్ని దేశాల్లో ట్రీ తోపాటు క్రిస్మస్ జరుపుకునే విధానం కూడా వేరేగా ఉంటుంది. ఐర్లాండ్‌లో పిల్లలు క్రిస్మస్‌ను వేరే తీరులో జరుపుకుంటారు. ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు తమ పడక గది కిటికీ పక్కన షూ పెట్టి నిద్రపోతారు. మర్నాడు ఆ ప్రదేశంలో వారికి ఒక క్రిస్మస్ గిఫ్ట్ ఉంటుందని నమ్ముతారు. ఆ గిఫ్ట్ సైజు అంతకు ముందురోజు పిల్లల ప్రవర్తన బట్టి ఉంటుందట. ఇక్కడ క్రిస్మస్ ట్రీని ’ఉలే లాడ్స్’ అనే క్రిస్మస్ తాత ఆకారంలో ఉండే బొమ్మ లతో, గుండ్రటి బంతులతో అలంకరిస్తారు. ఇటలీలో శాంటాక్లాజ్ కోసం పిల్లలు ఎదురుచూడరు. దానికి బదులు జనవరి 5న ’లా బెఫానా’, ’క్రిస్మస్ విచ్’ రాక కోసం ఎదురుచూస్తారు. ఇక్కడ క్రిస్మస్ ట్రీని వాళ్లే తయారు చేసిన చిన్నచిన్న బొమ్మలు, క్రాఫ్ట్స్‌తో అలంకరిస్తారు. ఇక ఆస్ట్రేలియాలో సముద్రపు గవ్వలు, ఫ్రాన్స్‌లో ఫ్రూట్స్, జర్మనీలో కొవ్వొత్తులు, నెదర్లాండ్స్ బిస్కట్స్ ఇలా ప్రపంచ దేశాలన్నీ క్రిస్మస్‌ను తమ సంప్రదాయాలు, జీవనశైలికి అనుగుణంగా రకరకాలుగా జరుపు కుంటాయి. ఇక్కడ కూడా కూడా క్యాండీ స్టిక్స్, స్టార్స్, చాకెట్స్, కలర్ రిబ్బన్స్ ఉపయోగించి క్రిస్మస్ ట్రీసు రకరకా లుగా అలంకరించుకోవచ్చు. క్రిస్మస్ అమెరికాలో ముఖ్యమైన పండుగ. రెండు వారాల ముందు నుంచే క్రిస్మస్ సందడి ప్రారంభ మవుతుంది. అక్కడ క్రిస్మస్ ట్రీ అలంకరణకు ఎంతో ప్రాధాన్య మిస్తారు. వాళ్లు ముఖ్యంగా పాప్ కార్న్?ని క్రిస్మస్ ట్రీ అలంకరణకు వాడతారు. పూలమాల లాగా పాప్ కార్న్‌ని దారానికి అల్లి దానిని క్రిస్మస్ చెట్టుకి చుడతారు. ట్రీ చుట్టూ రంగు రంగుల లైట్లు అమర్చి వెలుగులతో మెరిసిపోయేలా తయారు చేస్తారు. జపాన్‌లో అయితే క్రిస్మస్‌కు హాలిడే కూడా ఉండదు. అయినా.. అక్కడివాళ్లందరు ఈ పండుగను ఎంతో సరదాగా జరుపుకుంటారు. వీళ్లు క్రిస్మస్ ట్రీకి అలంకరణగా ఓరిగామి బర్డ్స్ వాడతారు. ఈ బర్డ్స్‌ని పేపర్‌తో తయారుచేస్తారు. బుల్లి పిట్టల్లాగా ఉండే ఈ బర్డ్స్‌ని ఇంట్లోనే తయారు చేస్కోవచ్చు. ఉక్రెయిన్‌లో క్రిస్మస్ వేడుకల్లో అలంకరణ జోష్ బాగా ఉంటుంది. అవి అమెరికాలో జరుపుకునే హాలోవీన్ అలంకరణకు దగ్గరగా ఉంటాయి. అంతేకాదు. క్రిస్మస్ ట్రీలను సాలెగూళ్లతో ఎంతో అందంగా అలంకరిస్తారు. ఇవి మిగతా క్రిస్మస్ ట్రీస్ కన్నా చాలా భిన్నంగా ఉంటాయి. సాలెగూళ్లతో అలంకరించే సంప్రదాయానికి అక్కడి జానపద కథ కారణమని చెబుతారు.

## అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

## ముల్కీ రూల్స్ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి కోరారు.తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి తెరవెనక రాజకీయం నడిపారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుపై తెర వెనక జరిగిన కీలక విషయాలు ప్రజలకు తెలియాలని అన్నారు. ముల్కీ, నాన్ ముల్కీ నుంచి 2014 తెలంగాణ ఉద్యమం వరకు చరిత్ర తెలియాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని పుస్తక రూపంలో తేవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ అన్నారు. యుద్ధం వద్దు – శాంతి ముద్దు అంటూ అఖిల భారత శాంతి, సహృద్భావన సంస్థ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ ఎమ్మెల్సీ కొంపెల్లి యాదవరెడ్డి రాసిన ’నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్’ పుస్తకాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో ఈ పుస్తకం రాయడం గొప్ప విషయమని సీఎం కొనియాడారు. నేటికీ వర్గాల మధ్య పోరుతో దేశంలోని కొన్ని ప్రాంతాలు అట్టుడుకిపోతున్నాయని, అలాంటి చోట శాంతి నెలకొనాలని సీఎం కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని.. దీనిపై మాట్లాడటానికి ఎవరికీ ధైర్యం లేదని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక భారత భూభాగాన్ని కోల్పోయామని అన్నారు.మణిపూర్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని.. రెండు దళిత జాతులు ఉచకోతలు కోసుకుంటున్నాయని అన్నారు. ఖనిజ సంపద దోచుకునేందుకే రెండు జాతుల మధ్య చిచ్చు పెట్టారని మండిపడ్డారు. ఈ అంశంపై భారత బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. ఈ రెండు అంశాలపై పార్లమెంటులో లోతైన చర్చ జరగాలని అన్నారు.భారత దేశం లో జరుగుతున్న అప్రకటిత యుద్ధంలో కూడా శాంతి నెలకొల్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో గత ప్రభుత్వం తెలంగాణలో కొన్ని డిఫెన్స్ సంబంధించిన పరిశ్రమలకు అనుమతి ఇచ్చారని అన్నారు. సోషలిస్టు విధానంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని యాదవరెడ్డి నమ్మారని అన్నారు. పదవులకు అనుగుణంగా వారు ఎప్పుడూ నిర్ణయం తీసుకోలేదని.. తెలంగాణ ఏర్పాటుపై యాదవరెడ్డితో సోనియా చర్చించారని అన్నారు. యాదవరెడ్డి ఏనాడూ ఏ విషయాన్ని చెప్పుకోలేదని అన్నారు. శాంతి తనంతట తాను రాదని.. దానికోసం అందరం కృషి చేయాలని, క్షిపణుల కోసం కాకుండా శాంతి కోసం ఖర్చు చేయాలని యాదవరెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రచ్ఛన్న యుద్ధాలు కూడా శాంతియుతంగానే జరిగాయని అన్నారు. పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, భారాస, భాజపా నేపథ్యాలున్న పలువురు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మూడో ప్రపంచ యుద్ధం జరుగుతుందేమోననే సంకేతాలు వస్తున్న వేళ శాంతిని కాంక్షిస్తూ ఆ పుస్తకం తేవడం ఆహ్వానించదగ్గ పరిణామమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి దంపతులను సీఎం సత్కరించారు.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా



ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు.

నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

## బెలగావి వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ వెల్లడించారు. డిసెంబర్ 26, 27 తేదీల్లో కర్ణాటకలోని బెలగావి వేదికగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశాలు బెలగావిలో జరగనున్నాయని తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేసీ వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ.. సమావేశాలను నవ్ సత్యాగ్రహ బైఠక్ అని పిలుస్తున్నామని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ 27వ తేదీ ఉదయం 11.30 గంటలకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరిట ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ర్యాలీకి ఏఐసీసీ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఆయన వివరించారు. ఇక 27వ తేదిన మధ్యాహ్నం 2.30 గంటలకు మహాత్మాగాంధీ నగర్‌లో ఈ సీడబ్ల్యూసీ సమావేశానికి 200 మంది శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ చీఫ్‌లు, సీఎల్పీ నేతలతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు సైతం హాజరుకానున్నారని తెలిపారు. 1924, డిసెంబర్ 26వ తేదీన మహాత్మా గాంధీ నేతృత్వంలో కర్ణాటకలోని బెలగావిలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వంద ఏళ్ళ అనంతరం అదే స్ఫూర్తితో ఈ సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఇటీవల పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖలతోపాటు దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలపై చర్చించనున్నారు. అలాగా ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకొంది. దీంతో భవిష్యత్తులో పార్టీ అనుసరించవలసిన వ్యూహంపై చర్చించనున్నారు. అధికార ఎన్డీయేను ఎలా ఎదుర్కోవాలి... రానున్న ఢిల్లీ అసెంబ్లీలో ఒంటరిగా బరిలో దిగుతోన్న వేళ.. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై ఈ సందర్భంగా పార్టీ నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయ్యాలని.. అలాగే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తి చేసుకుంది. అలాంటి వేళ.. పార్లమెంట్‌లో రెండు రోజుల పాటు దీనిపై చర్చను ఏర్పాటు చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశాయి. ఆ క్రమంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల దాడితోపాటు నిరసనలు సైతం చేపట్టారు.

## మళ్ళీ పిలిస్తే రావాలి

(మొదటి పేజీ తరువాయి)

తొక్కిసలాటపై మూడు గంటలు పాటు విచారణ చేసిన పోలీసులు.. అల్లు అర్జున్‌ను 20 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. అవసరమైతే మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని.. అందుబాటులో ఉండాలని అల్లు అర్జున్‌కు పోలీసులు తెలిపారు. పోలీసులు సేకరించిన వీడియోలు, సిసి ఫుటేజ్‌ను ముందు పెట్టి అల్లు అర్జున్‌ను విచారించారు. ఇదిలాఉండగా.. అల్లు అర్జున్‌కు కోర్టు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని పోలీసులు కోరనున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారని.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టులో బెయిల్ రద్దు చేయాలని కోరనున్నట్లు సమాచారం. కాగా, విచారణ అనంతరం అల్లు అర్జున్ చిక్కడపల్లి పీఎస్ నుంచి జూబ్లీహిల్స్ నివాసానికి బయలుదేరారు. ఎస్కార్ట్ వాహనంతో చిక్కడపల్లి పీఎస్ నుంచి తన ఇంటికి వెళ్లారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో సినీ నటుడు అల్లు అర్జున్ మంగళవారం ఉదయం 11 గంటలకు తన తండ్రి అల్లు అరవింద్‌తో కలిసి అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్ లాయర్, మామ చంద్రశేఖర్ రెడ్డి, బన్నీ వాసు కూడా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆ విచారణలో అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం 2.47 గంటల వరకు విచారించారు. ఈ విచారణలో ఏసీపీ రమేష్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన జరిగినపుడు రమేష్ కుమార్ కుమార్ అక్కడే ఉన్నారు. చిక్కడపల్లి డివిజన్‌కు సంబంధించి ఎల్ రమేష్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రమేష్ కుమార్ పరిధిలోకి వస్తాయి. ఘటన జరిగిన సమయంలో స్పాట్‌లోనే ఉండడంతో రమేష్ కుమార్ ఈ విచారణలో కీలకంగా మారారు. అసలు ఈ రోజు థియేటర్‌లో ఏం జరిగిందో ఆదివారం ఆయన కళ్లకు కట్టినట్లు వివరించారు. ఘటన జరిగిన రోజు తామంతా సంధ్య థియేటర్ దగ్గరే ఉన్నామని, రేవతి చనిపోయిన విషయం అల్లు అర్జున్‌కు చెప్పడానికి వెళితే అతడి మేనేజర్ అడ్డుకున్నాడని తెలిపారు. డీసీపీ ఆదేశాల మేరకు తాను అల్లు అర్జున్ దగ్గరకు కష్టపడి చేరుకుని విషయం చెప్పానని, ఇంటికి వెళ్లిపోవాల్సిందిగా విజ్ఞప్తి చేశానని, అయితే సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ తనకు చెప్పారని ప్రెస్‌మీట్‌లో రమేష్ వెల్లడించారు. ఇదిలా వుంటే అల్లు అర్జున్ కేసు విషయంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఈ వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాదు.. హీరో అల్లు అర్జున్ వెను ఓ మహా శక్తి ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే అల్లు అర్జున్ కేసు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనే గాక.. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. సమసిపోయిందనుకున్న వ్యవహారం.. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం, ఆ వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడంతో మరింత రచ్చ క్రియేట్ అయ్యింది.

ఈ నేపథ్యంలోనే మంగళవారం నాడు చిక్కడపల్లి పోలీసులు.. హీరో అల్లు అర్జున్‌ను పీఎస్‌కు పిలిచి మరీ విచారించారు. పుష్ప సినిమాలో చేసినట్లుగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను కుప్ప కూల్చాలని చూస్తున్నట్లు తెలిపారు. గడిచిన 24 గంటలుగా పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. అల్లు అర్జున వెనుక ఓ శక్తి ఉందన్నారు. రేపటి నుంచి వారం రోజుల్లో రేవంత్ సర్కార్‌ను కూల్చడానికి పెద్ద ప్లాన్ వేశారని శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.

## అసలు రైతులకే రైతు భరోసా వర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింది ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్కపై విధంగా కామెంట్స్ చేశారు.

## జనవరిలో సీఎం దావోస్ పర్యటన

హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జనవరిలో స్విట్జర్లాండ్‌లో వెళ్లనున్నారు. 2025 జనవరి 20 నుంచి 24 వరకు స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తారు. దావోస్ లోని ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం దావోస్ పర్యటనకోసం రూ.12కోట్ల 30లక్షల ను ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణకి పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్‌లో పర్యటిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సదస్సులో ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు.

## కెసిఆర్, హరీష్‌రావులకు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది. అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

(మొదటి పేజీ తరువాయి)

కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది‘ అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ‘ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి షరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి మెరుగవుతోంది. మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారని వివరించారు. నిర్మాతతో తోపాటు డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి బాలుడిని పరామర్శించారు. శ్రీతేజ్ రికవరీ అవుతున్నాడని తెలిపాడు. రేవతి మరణం పట్ల బాధను వ్యక్త పరిచారు. కావాలని ఎవరు ఇలాంటి ఘటనలకు పాల్పడరని తెలిపారు. అలాగే రేవతి కుటుంబం కూడా వినోదం కోసమే థియేటర్‌కు వెళ్లారని అన్నారు. రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్‌ను కలుస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించేందుకు ఛైర్మన్‌గా బాధ్యత తీసుకుంటా అని అన్నారు. ఇటీవల తెలుగు సినిమా పరిశ్రమను మరింత పెద్దదిగా చేయటమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఆలోచనలు ఉన్నాయని దిల్ రాజు చెప్పుకొచ్చారు. నిజానికి 2014లోనే టాలీవుడ్ అభివృద్ధికి భూములు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించినా.. దశాబ్ద కాలంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కానీ గతేడాది సీఎం రేవంత్ రాకతో ఆగిపోయిన నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో తిరిగి ప్రారంభిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి గద్దర్ అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని.. కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఈ సందర్భంగా దిల్ రాజు ప్రకటించారు. ఇదిలావుంటే సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ కోలుకుంటున్నాడని... ఇప్పుడిప్పుడే ట్రీట్మెంట్ కి పాజిటివ్ గా రెస్పాండ్ అవుతున్నాడని, కళ్ళు తెరచి చూస్తున్నాడని అన్నారు. తమ వల్ల అల్లు అర్జున్ అరెస్ట్ అవ్వడం ఇష్టం లేదని.. అల్లు అర్జున్ పై పెట్టిన కేసు వాపసు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వం నుండి కోమటిరెడ్డి హామీ ఇచ్చారని.. అల్లు అర్జున్ రూ. 25లక్షలు ప్రకటించారని.. ఇప్పటికి రూ. 10లక్షలు ఇచ్చారని అన్నారు. మైత్రి మూవీస్ వారు రూ. 50లక్షలు ఇచ్చారని.. సుకుమార్ ఫ్యామిలీ కూడా అండగా ఉందని అన్నారు. ఇదిలా ఉండగా.. హాస్పిటల్ కి వెళ్లి శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించిన నిర్మాత దిల్ రాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ ఘటన రిమాండ్ రిపోర్టులో నిందితుల లిస్ట్ ను పోలీసులు విడుదల చేశారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను ఏ11 గా చేర్చిన పోలీసులు.. ఏ 18గా పుష్ప నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మాతను చేర్చారు. ఏ1 నుంచి ఏ8 వరకు థియేటర్ యజమానులు, మేనజర్ ను చేర్చారు. ఏ9 ,ఏ 10 గా సంధ్య థియేటర్ సెక్యూరిటీ, మేనేజర్ ను చేర్చారు.

# అధికారులకు అప్పోజిగూడ గ్రామస్తుల వినతిపత్రం

## మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య, డిప్యూటీ తసీల్దార్ వినోద్‌కు వినతి పత్రం అందదిస్తున్న అప్పోజిగూడ గ్రామస్తులు





**మొయినాబాద్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం నూతనంగా చేయాలనుకున్న మొయినాబాద్ మున్సిపాలిటిలో అప్పోజిగూడ గ్రామాన్ని విలీనం చేయాలని మంగళవారం అప్పోజిగూడ గ్రామానికి చెందిన గ్రామస్తులు ఎంపీడీఓ సంధ్య, డిప్యూటీ తసీల్దార్ వినోద్ కు వినతి పత్రం అందించారు. అప్పోజిగూడ గ్రామంలో గతంలో చిలుకూరు గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. కానీ గ్రామ పంచాయతీకి రెవెన్యూ లేదని, దానికి ఆదాయం కూడ సరిగ్గా ఉండదని చెప్పారు.

కావున మొయినాబాద్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రకటించిందని మున్సిపాలిటిలో తమ గ్రామాన్ని కలుపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రత్యేక చొరవ తీసుకుని అప్పోజిగూడను మున్సిపాలిటిలో కలుపడానికి కృషి చేయాలని ఆయన కు రుణపడి ఉంటామని కోరారు.

ఈ కార్యక్రమంలో యంగ్ డైనమిక్ లీడర్ కోటే శ్రీరాములు, నాయకులు గోపి గారి సురేష్ గౌడ్, కోటే శ్రీరాములు, చంద పేట మల్లేష్, కోటి కృష్ణ, కీసరి రాంరెడ్డి, గొల్లగూడెం రాజు, గోపి గారి నరేష్ గౌడ్, తలుగుల వీరేశం,మంచాల ప్రభాకర్ రెడ్డి, మాచర్ల రుక్మారెడ్డి, కీసర అల్వాల్ రెడ్డి, గొల్లగూడెం యాదయ్య, కుమ్మరి యాదయ్య, కుమ్మరి నరసింహా, కుమ్మరి కుమార్, దప్పు నరసింహా, తదితరులు పాల్గొన్నారు

# సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తొర్రూరు డివిజన్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** తొర్రూరుకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర, తొర్రూరు పట్టణానికి వివిధ గ్రామాలకు సంబందించిన 46 మంది బాధితులకు మంజూరైన 15,13,000 రూ సీఎం సహాయనిది చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.

ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్టాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## రాజేంద్రనగర్ ఇంచార్జ్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** మైలార్ దేవ్‌పల్లి డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి పద్మశాలిపురం న్యూ దుర్గా నగర్, బాబుల్ రెడ్డి నగర్ బస్తి సమస్యలపై తోకల శ్రీనివాస్ రెడ్డి జలమండలి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నూతన సిసి రోడ్ల గురించి కాలనీలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. దుర్గా నగర్ లోని నాలాపై స్లాపంలో కోసం ప్రాజెక్టు అధికారులతో మాట్లాడారు. బాబుల్ రెడ్డి నగర్ రైన్ వాటర్ డ్రైనేజీ లైన్ అవసరం ఉన్న చోట పొడిగించాలని అధికారులకు సూచించారు. ఇబ్బంది తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎంటమాలజీ శానిటేషన్ అధికారులు పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, భాను, జలమండలి మేనేజర్ ఖాదర్, లోక్నాథ్, జాషువా, ప్రకాష్, స్థానిక నాయకులు కృష్ణ, ఎల్వీ రెడ్డి, జంగారెడ్డి, వెంకటరమణ గుప్తా, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, పాండు యాదవ్, కృష్ణ యాదవ్, రమేష్ రెడ్డి, శంకర్, గోపాల్ నాయక్, మధుసూదన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

## మండల తహసీల్దార్ గౌతమ్ కుమార్ తోల్కట్టలో అక్రమ నిర్మాణాల తొలగింపు

**మొయినాబాద్, డిసెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ భూముల జోలికి వస్తే కబ్జాలు చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని వస్తుందని చేసినా వాటిని తొలగించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారి గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తోల్కట్ట రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 108 ఐదు ఏకరాలు కొందరు రాత్రికి రాత్రే ప్రీకాస్ట్ గోడలు, రూములు నిర్మించారని గ్రామస్తులు తెలపడంతో మంగళవారం ఉదయం రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో అక్కడ వేసిన ప్రీకాస్ట్ గోడలు, డబ్బాలను కూల్చివేశారు.

ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి గౌతమ్కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి జోలికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచికాపాడడం జరిగిందన్నారు.
గ్రామస్తులు ముందస్తుగా తెలపడంతో తొలగించామని అన్నారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేసిన ప్రభుత్వ పరంగా కూల్చివేస్తామని తెలిపారు.

# అరాంఘర్ చౌరస్తాలో ఆటో స్టాండ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

## డిప్యూటీ కమిషనర్‌ని కోరిన సిఐటియు నాయకులు

**గండిపేట్,డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో ఆటో స్టాండ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రంగారెడ్డి జిల్లా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ను కోరారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని రాజేంద్రనగర్ మండల ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ మండల



కార్యదర్శి రాజు అధ్యక్షతన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల పార్కింగ్ సమస్య పరిష్కారం కావడానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సహకరిస్తున్నారని, ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది సైతం సహకరించాలని కోరారు. ఈ మేరకు ఈ మేరకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. విషయాన్ని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటారని డిప్యూటీ కమిషనర్ తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అరంఘర్ ఆటో యూనియన్ నాయకులు ఇమ్రాన్, శ్రీను, లతీఫ్, రజాక్, భాష, నారాయణ, మూర్తి నాయక్, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.








# పోక్సో కేసులో నిందితులకి ఐదేళ్ళ కఠిన కారాగార శిక్ష

**ఎల్ బి నగర్, డిసెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి తాను సహజీవనం చేస్తున్న వివాహిత మహిళ యొక్క మైనర్ కూతురిని బెదిరించి, బంధించి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలో నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 లో పోక్సో కేసు నమోదైంది. ఈకేసులో నిందితులు నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునూతల మండలం వొల్లూరు గ్రామానికి చెందిన గోగు సురేష్ ( 34 ) కార్ డ్రైవర్ గా పనిచేస్తూ నాగోల్ లోని శుభం ఫంక్షన్ హాల్, నువ్వులబండలో నివాసం ఉండేవాడు. ఇతను నాగోల్ సాయి నగర్ కాలనీలో ఉంటూ కూలి పనులు చేసుకునే పెంకుల లక్ష్మి అలియాస్ లత (34) తో సహజీవనం చేస్తున్నాడు. ఈమెకు ఒక మైనర్ బాలిక ఉండగా సురేష్ బాలికను లైంగికంగా వేధించాడు. పోక్సో కేసు నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరిపై నమోదు కాగా అత్యాచారం, పోక్సో చట్టం ప్రకారం రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి నిందితులని మంగళవారం దోషులుగా నిర్ధారించారు. ఈకేసులో నిందితులిద్దరికి ఐదేళ్ళ కఠిన కారాగార శిక్షతో పాటు నిందితులు A1 సురేష్ కు రూ.14 వేలు, A2 లక్ష్మి కు రూ. 11 వేలు జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3 లక్షలు పరిహారం అందించబడింది. ఈకేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## - సందీప్ శాండిల్య

**ఎల్ బి నగర్,24 డిసెంబర్ వార్త వేదిక సూర్య** డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. మంగళవారం హయత్ నగర్ లోని వర్డ్ అండ్ డీడ్ స్కూల్ లో ఎన్సిసి విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వలన జరిగే అనర్థాలపై ఎన్సిసి స్టూడెంట్లకు స్క్రీన్ పై వివరంగా వివరించారు. రాష్ట్రంలో డ్రగ్స్ ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేకమైన టీములను ఏర్పాటు చేశామన్నారు. హెూటల్స్, పబ్స్, రెస్టారెంట్లలో డాగ్స్ ద్వారా



తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. మీడియా ద్వారా ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో అవగాహన తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో రాచకొండ డ్రగ్స్ కంట్రోల్ డీసీపీ రమేష్, ఏసీపీ వెంకటరామ్ రెడ్డి, హయత్ నగర్ సిఐ నాగరాజుగౌడ్, ఎన్సిసి సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి డీసీఎం డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలారేపల్లి డివిజన్లో డీసీఎం వాహనంను వెనక్కు తీస్తుండగా కరెంటు తీగలు తగిలి షాక్ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ తీవ్ర గాయాలకు గురయ్యాడు. వివరాల ప్రకారం.. మంగళవారం మైలార్ దేవ్ పల్లి





డివిజన్ జేఎస్ బేకరీ ప్రాంతంలో ప్లాస్టిక్ డబ్బాల కంపెనీ పక్కన ఏపీ 31 పిఎఫ్ 6728 డీసీఎం వాహనాన్ని రివర్స్ చేస్తున్నాడు. ఈ క్రమంలో కరెంటు తీగలకు వాహనం తాళంతో షాక్ కొట్టింది. దీంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. విషయాన్ని స్థానికులు మైలార్ దేవ్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# అమిత్ షాను క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలి

### కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కదం తొక్కిన కాంగ్రెస్ నిరసన

### రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై బిజెపికి ఏనాడు గౌరవం లేదు.. విషం మాత్రమే ఉంది

### కాంగ్రెస్ నిరసనలు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం, విప్ ఐలయ్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** బిజెపి నాయకులకు బాబా సాహెబ్ అంబేద్కర్ పై కానీ ఆయన రచించిన రాజ్యాంగం పైన కానీ ఏనాడు గౌరవం లేదని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామలి కుమార్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు ఆ పార్టీకి వచ్చినట్లయితే రాజ్యాంగాన్ని మార్చేవారు కానీ ప్రజలు మతత్వ బిజెపి పార్టీని గమనించి 240 సీట్లకే పరిమితం చేసినందున ఏమి చేయలేక అంబేద్కర్ పై విషం కక్కుతున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి కోట్లాదిమంది ప్రజల మనసులను గాయపరిచిన కేంద్రమంత్రి అమిత్ షా ఒక్క నిమిషం కూడా ఆపదలో ఉండడానికి అర్హత లేదని తక్షణమే రాజీనామా చాలని ఎంపీ చామల డిమాండ్ చేశారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసన వ్యక్తం చేసి మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరపు చేయాలని డిమాండ్ చేసి అంబేద్కర్ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజి చిస్తీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతున్న ప్రమోద్, కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ సేవా దళ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును ఎంపీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు లుపంపాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ పెద్దలు ఆనాడే చెత్తబుట్టలో వేయాలని మాట్లాడి ఆయనను ఇచ్ఛేపరచాలని తెలిపారు. బిజెపి ఆర్ఎస్ఎస్ వారికి అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలని ఏనాడు ఉండదని వారు కేవలం బడా సంస్థల బడా వ్యాపారుల పక్షాన నిలబడి పేదలను మరింత పేదలుగా అరగదొక్కడమే వారి సిద్ధాంతమని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారతదేశం ఈనాడు సురక్షితంగా ఉందంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనని ఎంపీ స్పెషల్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలకు ఆరాధ్య నాయకుడిగా పేరు ధరించిన అట్టడుగు వర్గాల నాయకుడు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి విషం కక్కిన అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి తక్షణమే భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఈ దేశం భవిష్యత్తు కోసం రాజ్యాంగ నివసించిన మహానుభావుడు పేద వర్గాల దేవుడు అంబేద్కర్ ను విమర్శించే విధంగా వ్యాఖ్యలు చేసిన



కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరపు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేసేంతవరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాకుండా కోట్లాదిమంది అట్టడుగు వర్గాల ప్రజలు ఆయన అభిమానులు నిరసన వ్యక్తం చేస్తూనే ఉంటారని హెచ్చరించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి పేద ప్రజల అభ్యున్నతికి రాజ్యాంగం రాసి పాటుపడిన మహానేత అంబేద్కర్ పై విషపూరితమైన వ్యాఖ్యలు చేసిన అమిత్ షా కేంద్ర మంత్రిగా కొనసాగే అర్హతలు లేదని ఆయన వెంటనే మంత్రివర్గముండి తొలగించాలని డిమాండ్ చేశారు. కోట్లాదిమంది ప్రజలు కేంద్ర ప్రభుత్వంపై తిరగబడక ముందే అమిత్ షాను మంత్రివర్గము నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, కుక్క దూరు సోమయ్య, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రాజు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినియోగదారులలో చైతన్యం అవసరం

### రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : కలెక్టర్ ఎం హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** వినియోగదారులు ఎక్కడ నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించబడింది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా నిలబడి సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్థకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ "మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే" అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్లైన్లో వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో



సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా "వర్చువల్ విధానంలో వినియోగదారుల కేసుల పరిష్కారం "కాగా ఈ విషయంపై




వినియోగదారుల సంస్థల తరఫున శ్రీనివాసరావు మరియు బాలేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులకు సరైన సేవలు నాణ్యత లోపం లేని వస్తువులు అందించడమే వినియోగదారుల చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ రోజా రాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర 6వ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**ఆత్మకూర్ ఏం డిసెంబర్ 25 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను ఆత్మకూర్(యం) మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29 మరియు 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందనీ , రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు. అదేవిధంగా "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?" అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ "విద్యలో రాజ్యాంగ విలువలు" అనే అంశంపై




ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ ."జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం" అనే అంశంపై ఎస్ఎఫ్ఐ JNU జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రెడ్డి స్వామి కొనతం శ్రీనివాస్ , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దర్శనం వెంకన్న మండల అధ్యక్షులు అరూరు ఎల్లయ్య ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య , కోశాధికారి గడ్డమీది శ్రీను , సీనియర్ నాయకులు మిర్యాల దామోదర్ కట్టా రమేష్ దడిపెల్లి వెంకన్న చింతోజు శ్రవణ్ కుమార్ పాము సునీత దొడ్డి సునీత సురకంటి అనిత అశోక్ వంశీకృష్ణ కప్పల రవి బొడిగె బిక్షం గనగాని సత్తయ్య కైరంకొండ శ్యామల సృజన జోరుక మల్లేష్ , రాచకొండ వెంకన్న , మోత్కూరు కృష్ణ జోగు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






## సింగిల్ విండోలో నూతన సభ్యత్వ నమోదు చేయాలి

**రామన్నపేట :డిసెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట పిఎసిఎస్ లో నూతన సభ్యత్వాల నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో సిబ్బంది సాలయ్యకు వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడుతూ గత 5సంవత్సరాలుగా నూతన సభ్యుల నమోదు కార్యక్రమం జరగకపోవడంతో మండలంలో గ్రామాల్లో అనేక మంది రైతులు సభ్యులు కాకుండా ఉన్నారని పాలకవర్గం కాల పరిమితి ముగియక ముందే పాలకవర్గ తీర్మాణం చేసి నూతన సభ్యత్వం ఇవ్వాలని అన్నారు. ఇతర మండలాల్లో ఇప్పటికే సభ్యత్వ నమోదు జరుగుతుంటే రామన్నపేట మండలంలో జరగడంలేదన్నారు. సభ్యత్వం లేకపోవడంతో చాలామంది సబ్సిడీలు కోల్పోతున్నారు అని అన్నారు. ఈ సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యుడు నాగటి ఉపేందర్, గొరిగె సోములు రషీద్,నాయకులు కొమ్ము అంజయ్య, గుండాల బిక్షం,,అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో బిఆర్ఎస్ మీడియా సమావేశం

**రామన్నపేట, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంక రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై ఓ



టీవీ ఛానల్ లో వచ్చిన అసత్య ఆరోపణలు ఖండించారు. భువనగిరి నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని 100 కోట్లు నిధులు కేటాయించి అనేక అభివృద్ధి పనులు చేపట్టిన గొప్ప వ్యక్తి శేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు ఎడ్ల నిరంజన్ రెడ్డి, డేగల పాండు, పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్, ఐటిపాముల ప్రభాకర్, బొడిగ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తప్పించుకు తిరుగుతున్న ముద్దాయి పట్టుబడి, రిమాండ్‌కు తరలింపు

**రామన్నపేట, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసులు మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేపట్టారు. క్రైమ్ నెంబర్ 337 బై 2024 కేసులోని వలిగొండ గ్రామానికి చెందిన కళ్లెం శీను అనే ముద్దాయి గత నెల రోజుల నుండి తప్పించుకో తిరుగుతూ పట్టుపడ్డాడు. ఇతనిని పట్టుబడి చేసి నల్లగొండ జైలుకు రిమాండ్‌కు పంపించామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

### ఎటువంటి సమస్యలు రాకూడదు.

### - కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** రుణమాఫీ, రైతు బీమా, పీఎం కిసాన్, విత్తనాలు,ఎరువులు, పురుగుల మందు పై జిల్లా వ్యవసాయ అధికారులతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే యాసంగి పంట కోసం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలను రూపొందించాలని కోరారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



రైతులకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలన్నారు. చనిపోయిన రైతు కుటుంబాల వారికీ రైతు బీమా డబ్బులు తొందరగా అందేలా చూడాలన్నారు. పీఎం కిసాన్ క్రింద రైతులకు వచ్చే డబ్బులను ఎలాంటి ఆటంకం లేకుండా ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్ చేయించాలన్నారు. పీఎం కిసాన్ అర్హులైన రైతులకు మాత్రమే వర్తించేలా చూడాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఏడిఓ నీలిమ, ఎంఏఓఎస్ లు, ఏడీఓఎస్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిక

**చౌటుప్పల్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అకర్షితులై బిజెపి పార్టీలో చేరుతున్నారని చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి రామచంద్రం, గుడ్డేటి శేఖర్ యాదవ్ లు బిజెపి చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న పథకాలు నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న పథకాలు ఎక్కువ ప్రజలకు చేరువయ్యా అని మోడీ పాలన ప్రజలు సంతృప్తిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గునుగంటి స్వామి, కార్యదర్శి జక్కలి శ్రీశైలం యాదవ్, వట్టి లింగస్వామి, పిసాటి నర్సిరెడ్డి, పగిల్ల కిరణ్ రెడ్డి, కొంతం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి**

**చౌటుప్పల్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** జడ్జిలు, పోలీసు అధికారులు, కలెక్టర్లు తదితర అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు చేస్తున్న దోపిడీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో మంగళవారం సైబర్ నేరాలు,



దొంగతనాలు, మహిళల పట్ల జరుగుతున్న నేరాలు తదితర విషయాల గురించి ప్రొజెక్టర్ లో అర్థమయ్యే రీతిలో జరుగుతున్న సంఘటనలను చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జడ్జీలు, ఉన్నతాధికారులు ఎవరు కూడా వాట్సాప్, వీడియో కాల్ లలో ఎవరికి కూడా ఫోన్ చేసి మాట్లాడాలని, అధికారుల పేరుతో, ఇతరుల పేర్లతో ఫోన్లు చేసి మాయ మాటలు చెప్పి, నమ్మించి మన అకౌంట్లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని, అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నారని, డబ్బులు, ఆస్తులు పోగొట్టుకొని ఎవరు కూడా ఇబ్బంది పడవద్దని, ముందుగానే అప్రమత్తంగా ఉండి జాగ్రత్త పడాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి తో పాటు ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, ఎస్ ఐ యాదవరెడ్డి, డివిజన్ షీ టీం ఇంచార్జి రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవులందరికీ క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు

**సుద్దాల మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్**

**గుండాల, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** విశ్వ మానవాళికి ప్రేమను, కరుణను పంచిన యేసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 25న క్రిస్మస్ పండుగ నిర్వహించుకునే క్రైస్తవులందరికి తెలంగాణ ప్రజలకు దంతురి మల్లయ్య గౌడ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. ఏసు శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి



చాటారన్నారు. ఒక వైపు శాస్త్ర, సాంకేతిక రంగాలు గొప్పగా పురోగమిస్తున్నా, మరోవైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో, క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారని, సాటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైందని అన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఏర్పడిన సెక్యులర్ ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రగతిశీల భావంతో ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తూ పారదర్శకమైన పాలన అందిస్తుందన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు వినతి

**చౌటుప్పల్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్, వలిగొండ, భువనగిరి త్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతులు భూ నిర్వాసిత సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమకు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా చేసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణ ప్రాంతంలో అభివృద్ధి కోసం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓ ఆర్ ఆర్ (ఔటర్ రింగ్ రోడ్, హైదరాబాద్) నుండి 40 కిలోమీటర్ల వరకు తీసుకుంటున్నారని, కానీ ఉత్తరం వైపు చౌటుప్పల్ లో 28 కిలోమీటర్ల వద్ద త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ తీసుకున్నారన్నారు.

రాష్ట్రంలో దక్షిణ భాగాన అన్ని హైవేలు ఓ ఆర్ ఆర్ నుండి 40కిలోమీటర్లు పొడిగించబడ్డాయి, కానీ ఉత్తర భాగం మాత్రమే 28 కిలోమీటర్ల వరకు పొడిగించబడిందని,దీనివలన చౌటుప్పల్, భువనగిరి మునిసిపాలిటీలు మూడు భాగాలుగా విభజింప బడుతున్నదనీ, చౌటుప్పల్ దగ్గర గతంలో 2017 సంవత్సరంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని దివిస్ లేబరేటరీ కంపెనీ బయట నుంచి సర్వే చేసినారు. కానీ ఇప్పుడు దివిస్, శ్రీని లాబరేటరీ కంపెనీల ఒత్తిడి వలన త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని చౌటుప్పల్ పట్టణం నుండి వేస్తున్నారన్నారు.

భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణలో కోల్పోతున్న భూనిర్వాసితులలో 80% రైతులు నుండి అంగీకార పత్రం తీసుకోవాలి. భూ నిర్వాసిత రైతులతో కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో లు మాట్లాడి వాళ్ళకేం కావాలో అడిగి తెలుసుకుని 80 శాతం మంది రైతులను ఒప్పించి భూమి తీసుకోవాలి. కానీ ఈ చట్టాన్నికి తూట్లు పొడుస్తూ రైతులనుండి అన్యాయంగా భూములను గుంజుకోవాలని చూస్తున్నారు. చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్‌కి రెండింతలు మున్సిపాలిటీలలో, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్ల పరిహారం ఇచ్చి తీసుకోవాలి. కానీ ఈ రోజు రిజిస్ట్రేషన్ వ్యాల్యూని మార్కెట్ వాల్యూ అని చెప్పి




భూ సేకరణ చట్టం 2013 కి తూట్లు పొడుస్తున్నారు. మూడు పంటలు పండే పచ్చటి వ్యవసాయ భూములు, మునిసిపాలిటీలలో, హెచ్ఎండీఏ పరిధిలోని ప్లాట్లను హైవేల కోసం తీసుకోవడం చట్ట విరుద్ధం. ఇప్పటికే చౌటుప్పల్ మున్సిపల్ రూరల్ ప్రాంత రైతులు నేషనల్ హైవేలు , విద్యుత్తు లైన్ల కోసం, నీటి కాలువల కోసం తమ భూములను కోల్పోయారు. ఇప్పుడు ఉన్న కాస్త భూమిని కోల్పోతే రైతులు తమ జీవనోపాధి కోల్పోయి బిచ్చమెత్తుకునే పరిస్థితి ఏర్పడుతుంది. చౌటుప్పల్, భువనగిరి మున్సిపాలిటీ, రూరల్, వలిగొండ మండలంలోని భూముల బహిరంగ మార్కెట్ ధర ఎకరానికి 1-5 కోట్లు/ ప్లాట్లు గజానికి 20 వేలు ఉంటే ప్రభుత్వం కేవలం 10 శాతం నష్ట పరిహారం ఇస్తామంటుందని, పై విషయాలను మీతో పాటు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో ట్రిపుల్ ఆర్ బాధితులను సమావేశపరిచి రైతుల సమస్యలు తెలుసుకుని వీలైతే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని 40 కిలోమీటర్లకు మార్చాలని, లేనియెడల బాధిత రైతులకు భూమికి భూమి గానీ, మార్కెట్ వేల్యూ ప్రకారము నష్టపరిహారం, నిర్వాసితులకు ఉపాధి వచ్చు విధంగా న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి రవీందర్ కుమార్, భూ నిర్వాసితులు దబ్బేటి రాములు గౌడ్, అవిశెట్టి పాండు యాదవ్, సందగళ్ళ మల్లేష్ గౌడ్, జాల శ్రీశైలం యాదవ్, జాల నరసింహ, అంజయ్య, రాములు, జాల పార్వతమ్మ, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, వల్లూరి భోగయ్య, దశరథగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**రామన్నపేట,డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాచేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఏఐసీసీ ఆదేశానుసారం మంగళవారం రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి యూత్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి సుభాష్ విగ్రహం వరకు ర్యాలీగా రావడం జరిగింది.సుభాష్ సెంటర్‌లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ గారిపై పార్లమెంట్లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అలాగే అతని క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని కోరడం జరిగింది.

కార్యక్రమంలో నకిరేకల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్నా అమరేందర్, రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కల్లూరి శివ, రాహుల్ కంధగట్ల, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, మాజీ



యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, గురుకు శివ, మేడి శంక రయ్య, బొడ్డు శంకరయ్య,బొడ్డుపల్లి లింగయ్య, బషీర్ దవుల, నోముల చిరంజీవి,మహమ్మద్ అజార్, మోటే మహేష్,లవణం సాయి,సబ్బు రాజు, మహమ్మద్ కరీం, రిజ్వాన్, విక్కీ సాయి, కేస సందీప్, సుర్వి నవీన్, సుర్వి మత్స్యగిరి,మేడి అంజి, రాపోలు అమర్, లెక్కల ఉమేష్, లెంకల కోటి, లెంకల దినేష్, అంబాల మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ముత్తిరెడ్డిగూడెం వాస్తవ్యులు

# బొడిగె సాయిబాబా - కీర్తి దంపతులు

- **భువననగిరి ఎల్లమ్మ ఆలయంలో దర్శనం చేసుకుంటుండగా దొరికిన బంగారు ఉంగరం**
- **మానవత్వంతో పోలీసులకు అప్పగింత**
- **భువనగిరి రూరల్ సిఐ సంతోష్ కుమార్ చొరవతో ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలికి ఉంగరం అందజేసిన సాయిబాబా - కీర్తి దంపతులు**
- **దంపతుల నిజాయితీ మానవత్వానికి అభినందించిన పోలీసులు గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలిపిన బాధిత భక్తురాలు**

**యాదాద్రి భువనగిరి / మోటకొండూర్/ వార్తా వేధిక సూర్య ప్రతినిధి (జి నాగరాజు):** మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగె సాయిబాబా తన పుట్టిన రోజు సందర్భంగా భువనగిరి లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శనానికి సాయిబాబా - కీర్తి దంపతులు వెళ్లారు. దర్శనం చేసుకొని కొబ్బరికాయ కొట్టే స్థలంలో వారు కొబ్బరికాయ కొడుతుండగా బంగారు ఉంగరం (అర్థ తులం) దొరికినది. ఉంగరం గురించి పక్కనున్న వారిని సంప్రదించగా వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో




డయల్ వందకి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.

వారు అక్కడకు చేరుకుని ఉంగరం పోగొట్టుకున్న భక్తురాలని పోలీస్ స్టేషన్ కు పిలిచి భువనగిరి రూరల్ సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సాయిబాబా దంపతుల చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు.

బాధ్యతగా మానవత్వం, నిజాయితీ చాటుకున్న సాయిబాబా కీర్తి దంపతులను సీఐ సంతోష్ కుమార్, పోలీసు సిబ్బంది, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ల నరేష్, భవాని తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో
99853 89183
సంప్రదించండి..











## జీసస్ సాల్వేషన్ హెూమ్ చర్చిలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):** నార్కెట్ పల్లి లోని జీసస్ సాల్వేషన్ హెూమ్ చర్చిలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను పాస్టర్ అబ్రహాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చింత సైదులు పాల్, పాస్టర్ గద్దపాటి సామెల్,చింత స్టీఫెన్, జడ్సన్ అబ్రహాము తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకు ప్రయాణం అటో...ఇటో

- వాహనాల్లో పరిమితికి మించి కూలీల ప్రయాణం
- రోడ్డు ప్రమాదాలతో ఛిద్రమవుతున్న బతుకులు
- ప్రమాదమని తెలిసినా.. తప్పని ప్రయాణం

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):**
నిత్యం వాహనాలను అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్న సంఘనలు వార్తల్లో సర్వసాదారణమైనాయి...తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఆశతో ఎక్కువ మందిని వాహనాల్లో ఎక్కించి, ఆధిక స్పీడ్ తో తీసుకెళు న్నారు.నల్గొండ మండలము లోని పలు గ్రామాల నుండి కూలీ లు ఆటో ల్లో పరిమితికి మించి



ప్రయాణం చేస్తున్నారు.బ్రతుకు దెరువు కోసం పత్తి, వరి నాట్ల కూలీలు ప్రమాధకరంగా ప్రయాణము చేస్తున్నారు. కూలీకి వెళ్లిన వారు ఇంటికి క్షేమంగా వచ్చె వరకు వారి కుటుంబాల్లో ఆందోళన ఉంటుంది. కష్టజీవుల ప్రాణాలతో చెలగాటం ఆడే వాహన చోదకుల పై చర్యలు తీసుకునే వారే కరువయ్యారు...

## వడ్త్య వాళిని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ డిసెంబర్ 24 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండల పరిధిలోని సింగరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ సతీమణి శ్రీమతి వడ్త్య వాళి ఆనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని బి ఎన్ రెడ్డి నీలాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని



మంగళవారం నాడు హైద్రాబాద్ లోని బి ఎన్ రెడ్డి నీలాద్రి ఆసుపత్రికి చేరుకోని శ్రీమతి వడ్త్య వాళిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,వడ్త్య వాళి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రైతులకు అండగా ఉండండి

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ మార్కెట్ యార్డు సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మంగళవారం సంతకి విచ్చేసిన రైతులతో కలసి మాట్లాడి మార్కెట్‌లోని మౌలిక వసతులను పరిశీలించారు, అనంతరం ధాన్యం గోడాలను పరిశీలించారు. అనంతరం మార్కెట్‌లోని ఐ కె పి సెంటర్‌లో నిల్వ ఉంచిన ధాన్యం పరిశీలించారు, ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని రైస్ మిల్లర్స్ వారిని పిలిచి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..







## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి
# ఆశాల సమస్యలు పరిష్కరించాలి

- 25న నల్గొండ పట్టణంలో బస్సు యాత్ర
- పెద్ద గడియారం సెంటర్లో సభ
- ఆశా వర్కర్లకు 18,000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):**
ఆశా వర్కర్లకు 18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం నల్గొండ పట్టణంలోని లైన్ వాడ, మన్యం చల్క, పానగల్లు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మెడికల్ ఆఫీసర్ లకు బస్సుయాత్ర సమాచారాన్ని తెలియజేసి అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 18వేల వేతనం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన, ఆశా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. టిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. ఆశాల మొత్తం శ్రమలు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని పారితోషికం లేని అనేక పనులు ఆశాలతో రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తుందని ఆరోపించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతూ..ఈనెల 15న ఆదిలాబాద్ లో ప్రారంభమైన ఆశా వర్కర్స్ బస్సుయాత్ర మంగళవారం రాత్రి నల్గొండకు చేరుకుంటుందని, బుధవారం ఉదయం 9 గంటలకు ప్రతీక్ రెడ్డి కాలేజీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రకాశం బజార్ మీదుగా పెదగడియారం వరకు ప్రదర్శన నిర్వహించి, పెద్ద గడియారం సెంటర్లో 10 గంటలకు సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అవుట రవీందర్ ఆశా వర్కర్స్ యూనియన్ నల్గొండ పట్టణ నాయకులు చింత వజ్రమ్మ ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ బి రేణుక సౌజన్య సువర్ణ సంధ్య సరిత అనిత జ్యోతి శోభ తదితరులు పాల్గొన్నారు.

## 30న నల్లగొండలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సిపిఐ పీఏ పల్లి మండల కార్యదర్శి కుంభం జయరాములు**

**దేవరకొండ డిసెంబర్ 24 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం పీఏపల్లి మండలంలో మంగళవారం నాడు సిపిఐ మండలం పార్టీ ఆధ్వర్యంలో 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటి తిరుగుతూ బహిరంగ సభకు విరాళా సేకరణ చేస్తున్న సిపిఐ మండల కార్యదర్శి కుంభం జయరాం గౌడ్

సందర్భంగా మాట్లాడుతూ 1925డిసెంబర్ 26న కన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీగా ఆవిర్భావి%శీ%చి దేశంలో కష్టజీవుల పక్షాన కార్మిక,రైతాంగ, మహిళా,విద్యార్థి,యువజన హక్కుల కోసం నిరంతరం పోరాట నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు.అదేవిదంగా కమ్యూనిస్టు పార్టీ చీలిక వలన కమ్యూనిస్టు లకు కొంత నష్టం జరిగిన ప్రజల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 100 సంవత్సరాల సందర్భంగా చిలిపోయిన కమ్యూనిస్టు లు ఐక్యత అయితే పాలక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీ గా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానంలో ఈనెల 30 న నిర్వహించడం జరుగుతుందని బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో నుండి ప్రజలు పాల్గొంటారని ఆయన అన్నారు నల్లగొండ జిల్లా తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం వారసత్వ ఉద్యమాల ఖిల్లా అన్నారు. సందర్భంగా డిసెంబర్ 30న జరిగే సిపిఐ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులతో పాటు కమ్యూనిస్టు అభిమానులు నూతన ఉత్తేజంతో తరలి రావడానికి సభకు ఆర్థిక



సాయం విరాళంగా ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అలుగుబల్లి భాస్కర్ రెడ్డి నూనె కాంతారావు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

**మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రేఖల సైదులు**

**నల్లగొండ టౌన్, డిసెంబర్ 24(వార్తా వేదిక సూర్య):**
అమిత్ షా అంబేద్కర్ గురించి నీకు తెలవక పోవచ్చు కానీ ఆ మాహనీయుని గురించి ప్రపంచ దేశాల లోని కోట్లాదిమంది ప్రజలకు తెలుసు అది దట్ ఇస్ అంబేద్కర్. మాహనీయూని గురించి తెలుసుకో అమీత్ షా,

కార్మికుల కోసమే పార్టీ పెట్టిన తొలి భారతీయుడు అంబేద్కర్, విధాన స్థాయిలోనే కాకుండా రాజకీయ స్థాయిలోనూ అంబేద్కర్ సంక్షేమానికి కృషి చేశారు. కార్మికుల కోసమే పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1936 ఆగస్టులో అంబేద్కర్ 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ(ఐఎల్‌పీ)'ని స్థాపించారు. తమది కార్మికుల పార్టీ అని ఐఎల్‌పీ ప్రకటించుకొంది. కార్మిక వర్గాల సంక్షేమమే పరమావధి కలిగిన కార్మిక సంస్థగా ఐఎల్‌పీ 1937లో వెలువరించిన విధానపత్రంలో తనను తాను అభివర్ణించుకొంది. 1937లో జరిగిన ప్రావిన్సియల్ ఎన్నికల్లో ఐఎల్‌పీ 17 స్థానాల్లో పోటీచేసి, 14 చోట్ల విజయం సాధించింది. పోటీచేసిన 13 రిజర్వుడు స్థానాల్లో 11 చోట్ల, పోటీచేసిన నాలుగు జనరల్ సీట్లలో మూడు చోట్ల గెలిచింది. ఐఎల్‌పీ కార్మికులు, చిన్న రైతుల కోసం పెద్దయెత్తున అనేక పోరాటాలు చేశారు.అంబేద్కర్

కార్మికుల కోసం అనేక చట్టాలను తీసుకొచ్చారు, కానీ ఆయనకు లభించాల్సినంత విస్తృతమైన గుర్తింపు లభించలేదనే చెప్పాలి, ఎందుకంటే ఆయన ఒక దళితుడు కావడమే దీనికి ప్రధాన కారణము, అణగారిన వర్గాలు ముఖ్యంగా కార్మిక వర్గాలు ఆర్థిక, సామాజిక దోపిడీకి గురవుతుండటంపై అంబేద్కర్ ఆవేదన చెందారు. ఈ వర్గాలకు విముక్తి కల్పించేందుకు అప్పటి సైద్ధాంతిక వాదనలను సవాలు చేశారు.

వైస్రాయ్ కార్యనిర్వాహక కౌన్సిల్‌లో 1942 జులై నుంచి 1946 జూన్ వరకు అంబేద్కర్ సభ్యుడిగా ఉన్నప్పుడు కార్మికుల



ప్రయోజనాల పరిరక్షణకు కీలక చర్యలు చేపట్టారు. భారత ప్రభుత్వం ఆయన నాయకత్వంలో, కార్మిక సమస్యలు, పారిశ్రామిక సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించింది, కార్మికులందరికీ సరైన వేతనాలు, సరైన పరిస్థితులను హక్కుగా కల్పించింది అంబేద్కర్ అని మాల మహానాడు సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రేఖల సైదులు అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడ్డ తొలి కేబినెట్‌లో అంబేడ్కర్ న్యాయశాఖ మంత్రిగా సేవలందించారు.

1923 నాటి కార్మికుల పరిహార చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1943 నాటి కర్మాగారాల చట్టంలలో కార్మికులకు అనుకూలంగా సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిల్లో అంబేద్కర్ చర్యలు చేపట్టారు. పరిశ్రమల్లో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు. బ్రిటన్ తరహాలో వారానికి 48 గంటల పని విధానాన్ని అంబేద్కర్ తీసుకొచ్చారు.

కార్మికులకు ప్రయోజనం చేకూర్చేలా అంబేద్కర్ కృషితో వచ్చిన నిబంధనలు, మారిన/తెచ్చిన చట్టాలు ఇవీ

1. పనిగంటలు ఎనిమిదికి తగ్గింపు
2. లింగభేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం
3. వేతన చెల్లింపు చట్టం
4. కనీస వేతనాల చట్టం
5. ఉద్యోగుల వేతన సవరణ చట్టం
6. భారత కర్మాగారాల చట్టం
7. భారత కార్మిక సంఘ చట్టం
8. కార్మికుల పరిహార చట్టం
9. కార్మికుల రక్షణ చట్టం
10. ప్రసూతి ప్రయోజనాల చట్టం
11. కార్మిక రాజ్య బీమా(ఈఎస్ఐ) చట్టం
12. మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం
13. బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం
14. మహిళా కార్మికుల సంక్షేమ నిధి
15. బొగ్గు గనుల్లో భూగర్భ పనుల్లో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ
16. వేతనంతో కూడిన సెలవులు
17. సామాజిక భద్రత

ఆయా నిబంధనలు, చట్టాలు కాల క్రమంలో మారుతూ వస్తున్నాయి. బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ తెచ్చిన చట్టాలను తెలుసుకొని అమిత్ షా అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రువ్వ యాదగిరి ,సలహాదారులు మేకల కృష్ణయ్య సైదులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ డిసెంబర్ 24 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గంలోని క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మంగళవారం నాడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఏసు బోధనలను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి ఏసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులలో శాంతి, సామరస్యం విరాజిల్లాలని ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులంతా భక్తి, శ్రద్ధలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని క్రైస్తవ సోదర,సోదరీమణులను ఆకాంక్షిస్తున్నానని ఆయన తెలిపారు.



## బడంగ్పేట్‌లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, గాంధీ నగర్ చౌరస్తా వెడల్పు చేసి సర్కిల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బడంగ్పేట్ నుండి నాదర్గుల్ వెళ్లే రోడ్డును పరిశీలించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుపైన ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి రోడ్డు పనులు పూర్తి చేయాలని ఎందుకంటే మార్చి వస్తే మంజూరైన నిధులు రద్దు అవుతాయని అధికారుల్ని ఆదేశించారు అంతేకాకుండా సర్కిల్ ఎక్కడైతే ఏర్పాటు చేస్తున్నారో రోడ్డు వెడల్పు చేసి ఏర్పాటు చేయాలని త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్, ఫ్లోర్ లీడర్ అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 370 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 107, విద్యుత్ శాఖ కు సంబంధించి 80, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 65, ప్రవాసి ప్రజావాణి సంబంధించి 4, ఇతర శాఖలకు సంబంధించి 114 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## థియేటర్ ఘటనలో రాజకీయాలు మానాలి

**అల్లు అర్జున్‌కు వేధింపుల వెనక మరో మతలబు**

**సిఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ ఎంపి డికె అరుణ**



**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** సంధ్య థియేటర్ తొక్కిసలాట దుర్ఘటన అంశాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో సినీ పరిశ్రమపై ప్రభుత్వ వేధింపులుగా భావించాల్సి వస్తుందని భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అభిమానులుగా వెళ్లిన కుటుంబంలో తల్లి రేవతి చనిపోవడం, కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండడం బాధాకరమన్నారు. సినీ పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా ఉండాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో ఆలోచించకుండా ముగింపు పలకాలని కోరారు. ఇకపోతే అల్లు అర్జున్, ఆయన కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేధించడం వెనుక అసలు మతలబు వేరే ఉందని.. అది త్వరలో తేలుతుందంటూ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి కక్ష సాధింపు దోరణిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. అసెంబ్లీలో అసలు సమస్యలు లేవన్నట్లు ఎంఐఎం వాళ్ళతో అడిగించుకుని మరీ సీఎం సభలో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీకి సూట్ కేసులు పంపించే అంశంలో ఎక్కడో చెడిందని.. అందుకే అల్లు అర్జున్‌ను టార్గెట్ చేసినట్లు ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేసినా దానికి కచ్చితమైన కారణం ఉంటుందన్నారు. మంత్రి సీతక్క తెలుసుకోవాల్సిన అంశం ఏంటంటే పోలీసులను హీరోలుగా చూపిస్తూ చాలా సినిమాలు వచ్చాయన్నారు. ఏడాదిలో ఇచ్చిన హామీలపై జనం ఎక్కడ అడుగుతారో అని రేవంత్ రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపి డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అల్లు అర్జున్ ఇంటి మీద దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆయన ఇంటి మీద దాడి చేసిన వాళ్ళల్లో రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం వాళ్ళే ఉన్నారని తెలిపారు. అంటే దీని వెనక ఇంకా ఏదో బలమైన కారణం ఉందని సందేహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి కానీ ఇలా చిల్లర పాలిటిక్స్ చేయద్దు అంటూ ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

**- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్**



**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేడ్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.

## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

**రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు**

**కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ**

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని



ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టాగంట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్ భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్

**సోషల్ మీడియా ప్రచారాలను కొట్టేసిన ట్రాఫిక్ పోలీసులు**

**హైదరాబాద్,డిసెంబర్24(వార్త వేదిక సూర్య):** పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్ అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న మేసేజ్‌లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. ఆ మేసేజ్ లు నకిలీవని, సిటిజన్లు ఎవరూ నమ్మొద్దు.. వాటిని షేర్ చేయొద్దని స్పష్టం చేశారు. ఫేక్ మేసేజ్ లో హైదరాబాద్ లో పెండింగ్ లో ఉన్న వెహికల్ చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు రాసి ఉంది.. బైక్ లపై 80 శాతం తగ్గింపు, కార్లపై 60 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఈ ఆఫర్ డిసెంబర్ 26 నుంచి 2025 జనవరి 10 వరకు చెల్లుబాటు అవుతుందని తప్పుడు ప్రచారం సాగుతోంది. దీనిపై ట్రాఫిక్ పోలీసులు స్పందిస్తూ ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్ట్ డిపార్ట్ మెంట్ నుంచి వచ్చింది కాదని.తప్పుడు ప్రచారం.. ఎవరూ నమ్మొద్దు అని ట్వీట్ లో స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ డిపార్టుమెంట్ వాహనదారులకు డిస్కౌంట్ ఆఫర్లను అందించింది. 2023 డిసెంబర్ లో ప్రకటించి 2024 ఫిబ్రవరి 15న ఆఫర్ ను ముగించింది. అదే విధంగా 2022 మార్చిలో కూడా ప్రకటించింది. 2022 మార్చి 31 నుంచి ఏప్రిల్14 వరకు ఈ ట్రాఫిక్ చలాన్ ఆఫర్ ను అందించబడింది. ఇలాంటి ఫేక్ న్యూస్ ఎవరూ నమ్మొద్దు.. షేర్ చేయొద్దు.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు.

## అమిత్ షా అమిత్ భారతజాతికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్,**

**ప్రధాని నరేంద్రమోడీ**

**జోక్యం చేసుకోని అమిత్‌ను బర్తరఫ్ చేయాలి**



**మొయినాబాద్ డిసెంబర్ 24 (వార్తా వేదిక సూర్య):** దేశానికి అత్యున్నత చట్టసభ ప్రజాస్వామ్యానికే మూల స్తంభమైన పార్లమెంట్లో బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు తరచు ఉచ్చరించడాన్ని సహించలేకనే తన అసహనాన్ని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బహయాటంగా బట్టబయలు చేశారని టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అజీజ్ నగర్ లో మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ దేశాల్లో రాజ్యాంగాలను అధ్యాయనం చేసి తన అపార మేదస్సుతో ప్రజలకు మెచ్చుల ప్రపంచానికే తలమానికంగా గొప్ప లిఖిత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ పేరు వింటేనే జీర్ణించుకోలేక దళిత, బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపారన్నారు. ఈ మేరకు రాజ్యాంగ రచయితపై అనుచిత వాఖ్యలు అంబేదర్ను కించపరిచేలా ప్రకటన చేయాన్ని ప్రధాని నరేంద్రమోడీ తీవ్రంగా పరిగణించి అమిత్షాను పదవీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల అణుచితంగా నోరు జారిన అమిత్ భారత జాతికి వెంటనే బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలన్నారు. ఇలాంటి వారిని చట్టసభల్లో ఉండకుండా బర్తరఫ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్, చింపుల సత్యనారాయణరెడ్డి, కనగళ్ల రాజు తదితరులున్నారు.

## ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న వ్యక్తులు అరెస్ట్



**ఎల్ బి నగర్, 24డిసెంబర్ వార్త వేదిక సూర్య:** ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యక్తులను హయత్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సిఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసిన గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందనవనం కాలనీకీ చెందిన తవత్ పూల్ సింగ్, అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన మాచగోని రంగయ్య, బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ తో పాటు మరి కొంతమంది వ్యక్తులు కలిసి జట్టుగా ఏర్పడ్డారు. చాలాకాలంగా ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి ఆప్లాట్ల యొక్క సీసీ కాపీల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్‌లాగా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి ఆడాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారు. ఈక్రమంలో గండిచెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183, 186, 187, 188, 189 లలోని చాలాకాలంగా రిజిస్ట్రేషన్‌లు జరగని కొన్ని ప్లాట్లను వీరు గుర్తించారు. ఆప్లాట్‌ల యొక్క సీసీ కాపీల ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారుచేసి నకిలీ వ్యక్తుల సహాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు. వీరు చేస్తున్న మోసంను గుర్తించిన ఒక ప్లాట్ యజమాని వాణి తన భర్త శ్యామ్ ప్రసాద్‌లు కలిసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. పైవారందరిపై కేసు నమోదు చేసి మూడవత్ దీప్లానాయక్, కితావత్ పూల్ సింగ్, రంగయ్య లను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు సిఐ తెలిపారు.

## శబరిమలై నుంచి తిరిగి వస్తూ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు



**గండిపేట్, డిసెంబర్ 24 (వార్త వేదిక సూర్య):** ఇటీవల శబరిమలై దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను బిజెపి సీనియర్ నాయకులు పరామర్శించారు. ఈ మేరకు మంగళవారం బిజెపి మైలార్ దేవ్‌పల్లి డివిజన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి పి రామారావు, సీతారాం కుటుంబ సభ్యులను బిజెపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బిజెపి బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ ప్రముఖ్, జిల్లా కార్యదర్శి మోంద్ర కొమరయ్య, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పోన్నమనేని మల్లేష్ యాదవ్, ఎస్సీ మోర్చా చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నెల్లుట్ల జగన్, యాదగిరి, అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడ్లకాడి రవి, ఎస్సీ మోర్చా మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆదిముల చంద్ర శేఖర్, డివిజన్ బిసి మోర్చా అధ్యక్షులు మోహన్, ఎస్టీ మోర్చా సభ్యులు రాజు, సీనియర్ నాయకులు గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షా సిగ్గుచేటు

**బేషరతుగా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలి**

**బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**ఎప్పటికీ మా భగవానుడు బాబా సాహెబ్**




**మహేశ్వరం వార్త వేదిక సూర్య:** బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి బెహెన్జి మాయావతి, ఆదేశానుసారం బడంగ్ పేట్ లో బారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది.

భారతదేశ పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా కేంద్ర హెూమ్ శాఖ మంత్రి తన బాద్యత మరిచి బారత రాజ్యాంగ నిర్మాత, సామాన్యూలా జీవితాలకి స్వర్గం చూపిన మహానాయకుడు

డాం అంబేద్కర్ ని అవమానించడం సిగ్గుచేటు, బేషరతుగా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలి. డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీఎస్పీ - కోఆర్డినేటర్ బడంగపేట్ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ ,మీడియాతో మాట్లాడుతూ తండ్రి అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత అమిత్ షా, కు లేదని అన్నారు. తనకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించిందే బారత రాజ్యాంగం అని గుర్తు చేశారు, దేశంలో అందరూ బాబాసాహెబ్‌కు రుణపడి ఉండాలని ఆకాంక్షించారు. పేదల కోసం, అస్పృశ్యతను లేకుండా చేయడం కోసం, అందరూ సమానమే అని సమానత్వాన్ని పొందుపరిచిన అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అమిత్ షా రాజ్యాంగ బద్ధంగా వచ్చిన పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బీజేపీ పార్టీ ద్వారా, రాజకీయ రిజర్వేషన్లు అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టీల ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు నోరుతెరిచి మాట్లాడకపోవడం దారుణం, మీరు మొదటగా ఋణపడాల్సింది అంబేద్కర్ కే తర్వాతే మీ పార్టీలు.

?మీరు ఒక వేల అంబేద్కర్ ఆలోచనలను బలపరచాలనినట్లయితే మీరు అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలు మరియు సౌకర్యాలు భవిష్యత్ రోజుల్లో మీ పిల్లలకు దూరమయ్యే ప్రమాదం వుంది. ఇదే సిద్ధాంతం కాంగ్రెస్ , బిఆర్ఎస్ , టీడీపీ పార్టీలలో ఉన్న నాయకులకు కుల సంఘాల నాయకులకు మరి ముఖ్యంగా రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్న ఉద్యోగస్తుల స్పందన దారుణం. మీ నిర్లక్ష్యం వైకరే అమిత్ షా లాంటి వారు అంబేద్కర్,పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం, మనపై మన బిడ్డలపై దాడులు జరగడానికి ప్రధాన కారణం మీ నిర్లక్ష్య వైఖరే కావున మన స్పందన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనకు అనుకూలంగా ఉండడమే రేపటి మన బిడ్డల భవిష్యత్ కు పునాది, ఇదే పనిని బహుజన సమాజ్ పార్టీ చేస్తుంది అందుకు కుమారి మాయావతి, కి దేశ ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట కార్యదర్శి గ్యార జగన్ , జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, మరియు అసెంబ్లీ అధ్యక్షుడు బహుగుణ నాయక్ జిల్లా నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## సౌరశక్తి ఉత్పత్తి ప్లాంట్లు మహిళలకే కేఎల్ఆర్

**ఫైలట్ ప్రాజెక్టుగా 5 జిల్లాల్లో 231 ఎకరాల్లో ఏర్పాటు**

**ప్రభుత్వ భూముల పరిశీలనలో రైతులతో భేటీ అయినా కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** సోలార్ పవార్ ప్రాజెక్టులను మహిళా సంఘాల గ్రూపులకు అప్పగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అన్నారు. మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ, అసైన్డ్ 300 ఎకరాల భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు డ్వాక్రా సంఘాలకు సౌరశక్తి యూని ట్లను కేటాయిస్తున్నామని మహిళా రైతులతో కేఎల్ఆర్,అన్నారు.

భూములిచ్చిన రైతులకు ప్లాట్లతోపాటు బ్యాంకు గ్యారెంటీ, గవర్నమెంట్ సబ్సిటీ వంద శాతం కల్పించి సౌరశక్తి ఉత్పత్తికి కృషి చేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు.

సోలార్ ఎనర్జీ, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజీలు, సాఫ్ట్ వేర్ కంపెనీల రాకతో ఉద్యోగ, ఉపాధి పెరగటంతోపాటు భూముల విలువ పెరిగి ఈ ప్రాంతం మరో హైటెక్ సిటీలాగా తయారు అవుతుందని లక్ష్మారెడ్డి,ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయాదని వారితో కలిసి భోజనం చేశారు కేఎల్ఆర్. రాష్ట్రంలో 5 జిల్లాల్లో ఫైలెట్ ప్రాజెక్టుగా 231 ఎకరాల్లో తొలివిడతగా సోలార్ ప్లాంట్లను మహిళా గ్రూపులతో ఏర్పాటు చేసేందుకు సర్కార్ కసరత్తు చేస్తుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఇబ్రాయిల్, వత్తుల రఘుపతి, బొక్క జంగారెడ్డి,కూన యాదయ్య,కిషన్ నాయక్,బంగారుగళ్ల లాజర్, నరసింహ గౌడ్, దత్తు నాయక్, అందుగుల సత్యనారాయణ,ఆవుల యాదయ్య, మల్లేష్ యాదవ్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సిరిగిపురం రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# 27న ఓటీటీలోకి ఆర్ఆర్ఆర్ డాక్యుమెంటరీ

దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్ఆర్ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్ఆర్ఆర్–బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.


# కెమెరాకు చిక్కిన విజయదేవరకొండ, రష్మిక




టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ–రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళు తున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.

# బాలకృష్ణతో సందడి చేసిన వెంకటేశ్

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.



# దుబాయ్ వెళ్లింది నిజమేనా...?

మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్లు నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడింది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరఫు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

## స్పోర్ట్స్ | SPORTS



# నా సృజనాత్మకతకు భవిష్యత్తు లేదు

### అందుకే రిటైర్మెంట్ ప్రకటించా - టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

తనలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనిపించడంతోనే రిటైర్మెంట్ ప్రకటించానని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం టీమిండియాతో కలిసి ఆసీస్ పర్యటనకు వెళ్లిన అశ్విన్.. గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం ఆకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. దాంతో అందరూ అవాక్కయ్యారు. ఇంత త్వరగా.. సిరీస్ మధ్యలో అశ్విన్ ఎందుకు రిటైర్మెంట్ తీసుకున్నాడని తర్జన భర్జనలు పడ్డారు. ఏదో అసంతృప్తితోనే తప్పుకున్నాడని కూడా సందేహాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అశ్వినే స్వయంగా తన రిటైర్మెంట్ గల కారణాన్ని వెల్లడించాడు. ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ.. తన రిటైర్మెంట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఏ విషయాన్నైనా పెద్దగా సాగతీయను. జీవితంలో ఏ రోజు కూడా అభద్రతా భావానికి గురి కాలేదు. ఈ రోజు నాకు దక్కింది. రేపు కూడా నా వద్దే ఉంటుందని ఏ మాత్రం నమ్మను. ఈ ఆలోచన విధానమే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. నేను చాలా పెద్దగా ఆలోచిస్తాను. నా గురించి జనాలు సంబరాలు చేసుకుంటున్నారంటే అస్సలు నమ్మను. నా కంటే ఆటే గొప్పదని భావిస్తాను. నా రిటైర్మెంట్‌పై నేను చాలా సార్లు ఆలోచించాను. ఏ రోజైనా నిద్ర లేవగానే నాలోని సృజనాత్మకతకు భవిష్యత్తు లేదనుకుంటే అదే రోజు నేను ఆటను వదిలేస్తాను. హఠాత్తుగా ఎందుకో నాకు ఆ రోజు అలాగే అనిపించింది. అందుకే వదిలేశాను. ఆట కోసం నా సర్వస్వం ఇచ్చాను. గత కొన్నేళ్లుగా విభిన్నమైన నైపుణ్యాలు, ప్రతిభతో చాలా క్రికెట్ ఆడాను. నా ఆట గురించి ఇతరులకు చెప్పగలగడం చాలా ప్రత్యేకమైంది. మనల్ని మనం అన్వేషించుకొంటేనే అది సాధ్యమవుతోంది. ఆట గురించి మాట్లాడే విస్తృతమైన పరిజ్ఞానాన్ని నాకు ఇచ్చింది. రిటైర్మెంట్ ప్రకటించినందుకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. ఎందుకంటే అది పూర్తిగా నా నిర్ణయం. క్రికెట్ నాకు చాలా ఇచ్చినందుకు సంతోషంగా ఉంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇతర కెప్టెన్ల కన్నా ధోనీ సారథ్యం విభిన్నంగా ఉంటుందని చెప్పాడు.'ధోనీ ప్రాథమిక విషయాలను బాగా చేస్తాడు. కానీ, చాలా మంది కెప్టెన్లు వాటిని పెద్దగా పట్టించుకోరు. దాంతో మ్యాచ్ వారికి సమస్యగా మారిపోతుంది. ధోనీ బౌలర్ చేతికి బంతిని ఇస్తూనే అవసరమైన ఫీల్డింగ్ పేటుకోమని చెబుతాడు. అందుకు తగ్గట్లు బంతులు వేయమంటాడు. కొన్నిసార్లు బ్యాటర్లు.. బౌలర్ల లూజ్ డెలివరీలను బౌండరీ బాదినా ఏమనడు. బౌలింగ్ నుంచి తప్పించడు. కానీ నా బౌలింగ్‌లో ఎవరైనా కట్ లేడ్ డ్రైవ్ షాట్ ఆడితే మాత్రం ధోనీ కోప్పడుతాడు. బౌలింగ్ కూడా ఇవ్వడు. ఇలాంటి ప్రాథమిక విషయాల్లో ధోనీ కఠినంగా ఉంటాడు కాబట్టే ధోనీ సక్సె స్ అయ్యాడు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ సాధించేనా?

ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న టీమిండియా డిసెంబర్ 26 నుంచి నాలుగో టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఈ బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌లో కన్నడిగు కేఎల్ రాహుల్ హ్యాట్రిక్ సెంచరీ పూర్తి చేసే అవకాశం ఉంది. నిజానికి, ఇప్పటివరకు ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా అత్యంత ప్రభావవంతమైన, విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌లలో కేఎల్ రాహుల్ ఒకడు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్ తర్వాత ఏ బ్యాట్స్‌మెన్ అయినా నిలకడగా రాణించాడంటే అది రాహుల్ మాత్రమే. సిరీస్ ప్రారంభానికి ముందు రాహుల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడంపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, ఇప్పుడు అందరూ అతనిని ప్రశంసిస్తున్నారు. రాహుల్ ఇప్పటివరకు కొన్ని బలమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కానీ, అతని బ్యాట్ నుంచి ఒక్క సెంచరీ కూడా రాలేదు. అయితే, మెల్ బోర్న్ వేదికగా జరగనున్న నాలుగో టెస్టులో రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేసే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో ఇప్పటికే రెండు బలమైన అర్ధసెంచరీలు సాధించిన రాహుల్ నుంచి ఇప్పుడు భారీ ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. బహుశా ఈ నిరీక్షణ మెల్‌బోర్న్‌లోనే ముగుస్తుంది. నిజానికి, రాహుల్ గత రెండు వరుస బాక్సింగ్ డే టెస్టుల్లో సెంచరీ సాధించగా, ఇప్పుడు మూడో టెస్టులో సెంచరీ పూర్తి చేస్తే రాహుల్ హ్యాట్రిక్ సెంచరీలు పూర్తి చేస్తాడు. గతంలో దక్షిణాఫ్రికాలో జరిగిన 2 బాక్సింగ్ డే టెస్టుల్లో రాహుల్ రెండు సెంచరీలు సాధించాడు. 2021లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 123 పరుగుల ఇన్నింగ్స్ ఆడిన రాహుల్.. ఆ తర్వాత గతేడాది 2023లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో 101 పరుగులు చేశాడు. ఈ రెండు టెస్టుల్లోనూ టీమిండియా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు. యాదృచ్ఛికంగా, రెండు మ్యాచ్‌లు సెంచూరియన్‌లోనే జరిగాయి. ఇప్పుడు మెల్‌బోర్న్‌లో రాహుల్ ఈ విజయాన్ని పునరావృతం చేస్తే హ్యాట్రిక్ సెంచరీ రికార్డును లిఖించనున్నాడు. ఆశ్చర్యకరంగా, రాహుల్ టెస్టు కెరీర్ ఇదే బాక్సింగ్ డే టెస్టుతో ప్రారంభం కావడం ఇక్కడ గమనార్హం. అతను డిసెంబర్ 2014లో బాక్సింగ్ డే నాడు తన టెస్టు అరంగేట్రం చేశాడు. అయితే, ఆ మ్యాచ్ మెల్‌బోర్న్‌లో మాత్రమే జరిగింది. ఇందులో రాహుల్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 పరుగులు, 2వ ఇన్నింగ్స్‌లో 1 పరుగు మాత్రమే చేశాడు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**